మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం | 14 | మార్చి | 2023 | పేజీలు :7



## ఉత్తమ సేవలు అందించాలిః ఎస్పీ

**సూర్యాపేట ఏప్రిల్ 12 మనం ప్రతినిధిః** నూతన బాధ్యతలు చేపట్టిన కోదాడ పట్టణం, మునగాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు ఆంజనేయులు, వీర రాఘవులు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌ను మర్యాధపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాటాడుతూ...... ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు, ఉత్తమ సేవలను అందించాలని తెలిపారు. సిబ్బందితో సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.



# అనుకోకుంటా అతిథిగా వచ్చారు

- పూరిగుడిసెల చెంతకు చేరారు
- ఆర్థిక పరిస్థితి అడిగి మరి తెలుసుకున్నారు
- అడిగిన వెంటనే వరాలు ఇచ్చారు
- ఇంటి నిర్మాణాలకు గ్రీన్ సిగ్రన్ ఇచ్చారు
- ఇంటికి మూడు లక్షల మంజూరు చేయాలన్నారు
- అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు
- నిరుపేదలకు మంత్రి జగదీష్‌రెడ్డి అపన్న హస్తం
- మంత్రి జగదీష్‌రెడ్డి ఔదార్యానికి మంత్రముగ్దులైన నిరుపేదలు



**సూర్యాపేట, ఏప్రిల్12(మనం న్యూస్)ః** దురాజ్‌పల్లి శివారులో సాయంత్రం జరిగిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి హాజరయ్యారు. కారు దిగి దిగంగానే ఆప్రక్కనే ఉన్న పూరి గుడిసెల చెంతకు చేరారు. ఆనుకోని అతిథి ఇంటి ముందు ప్రత్యక్షం కావడంతో అవాక్కాయిన ఆ నిరుపేదలకు నోట మాట రాలేదు. మంత్రి జగదీష్‌రెడ్డి స్వయంగా కల్పించుకొని మరి వారి వారి ఆర్థిక పరిస్థితిని ఆడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ సామాను అమ్ముతూ జీవనం సాగిస్తున్న వారి పేదరికాన్ని విని చలించి పోయిన మంత్రి జగదీష్‌రెడ్డి వారికి ఇండ్ల నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అక్కడికక్కడే నిర్మాణానికి గ్రీన్ సిగ్నిల్ ఇచ్చారు. అడక్కడికక్కడే నిర్మాణానికి గాను 3లక్షల తక్షణమే మంజూరు చేయాలంటూ జిల్లా అధికారులను ఆయన ఆదేశించారు. అనుకొని అతిథి దేవుడి రూపంలో ఇంటి ముందు ప్రత్యక్షం కావడమే ఒక వరమైతే ఆడిగిన వెంటనే ఆర్థిక పరిస్తితి తెలుసుకొని చలించి పోయిన మంత్రి జగదీష్‌రెడ్డి ఔదార్యం పట్ల వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. మొత్తం మీద దూరజ్‌పల్లి శివారులో జరిగిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా మంత్రి జగదీష్‌రెడ్డి హాజరు కావడమే మాకు మేలు చేసిందనుకుంటే ఆయన తోడ్పాటుతో సొంతింటి కల సాకరమౌతున్నందుకు మాకు పట్టరాని ఆనందంగా ఉందని లబ్దిదారులు ఆవుల ఆంజయయ్య-శ్రావణి, ఆవుల లింగయ్య-చంద్రకళ దంపతులు పేర్కొన్నారు.

## ఫోటో సెమిలర్ ఎంట్రీ కింద తొలగించిన ఓట్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించాలి

**- రాష్ట ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**భువనగిరి, ఏప్రిల్ 12 (మనం న్యూస్):** ఫోటో సిమిలర్ ఎంట్రీ క్రింద తొలగించిన ఓట్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించాలని రాష్ట ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లకు సూచించారు.బుధవారం నాడు ఆయన రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి. రవి కిరణ్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఫోటో సిమిలరీ ఎంట్రీ పరిశీలన, బూత్ స్థాయి అధికారుల నియామకం, ఆధార్ నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన, మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ ఓట్లు జాబితా నుంచి తొలగించడం జరిగిందని, తొలగించిన ఓట్లకు సంబంధించి సంపూర్ణ సమాచారం అందుబాటులో ఉండాలని, తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అవసరమైన డాక్యుమెంట్లు ఉన్నాయో లేవో ధ్రువీకరించాలని సూచించారు. ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ స్థాయి అధికారులది కీలకపాత్ర అని , బూత్ స్థాయి అధికారులు లేని చోట వెంటనే నియామకం పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి వివరిస్తూ జిల్లాలోని 561 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పూర్తిస్థాయిలో 561 మంది బూత్ లెవల్ అధికారులు ఉన్నారని తెలిపారు. గత మూడు నెలల నుండి వచ్చిన అభ్యంతరాలు, దరఖాస్తులను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఆధార్ నమోదు 94.43 శాతం పూర్తి అయినట్లు తెలిపారు. జిల్లాలలో 2020, 21, 22 సంవత్సరాలకు సంబంధించి ఫేస్-1 కింద 14,750 ఎపిక్ కార్డులు పోస్ట్ ఆఫీసుల ద్వారా పంపిణీ చేయడం జరిగిందని, గత అక్టోబర్ 2022 నుండి జనవరి 2023 వరకు ఫేస్-2 కింద 13,386 ఎపిక్ కార్డులు ప్రింటింగ్ దశలో ఉన్నట్లు తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ గిరిధర్, డిప్యూటీ తహసిల్దార్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## శాస్త్రోక్తంగా నిత్య పూజలు

**స్వామివారి నిత్య రాబడి 13,17,825..**

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 12 (మనం న్యూస్ ):** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో నృసింహుడికి నిత్య పూజలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. స్వామివారి సన్నిధిలో బుధవారం నిత్య పూజా కైంకర్యాలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. వేకువజామున సుప్రభాతంతో ఆరంభమైన నిత్యారాధనలు రాత్రివేళ శయనోత్సవాలతో ముగిసాయి. గర్భాలయంలోని మూల మూర్తులను ప్రతిష్టా అలంకార మూర్తులను అర్చక స్వాముల వేదమంత్ర పఠ ణాలు మంగళ వాయిద్యాలు నడమ పంచామృతాలతో అభిషేకించారు. స్వామి వారు అమ్మవారికి సహస్రనామ పఠణాలతో తులసి అర్చనలు నిర్వహించారు. అష్టభుజ ప్రాకారమంతకంలో విశ్వక్సేను డికి తొలి పూజతో సుదర్శ నరసింహ హోమం నిత్యతిరు కల్యాణములను ఆగమశాస్త్రం రీతిలో చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఉత్సవమూర్తుల చెంత సువర్ణా పుష్పార్చన అష్టోత్తర పూజలు పాల్గొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం స్వామివారి ముక్కు జోడు సేవను ఘనంగా నిర్వహించారు. ఆలయ తిరువీధులలో స్వామివారి ఊరేగింపును నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొండపైన శ్రీ పర్వత వర్ధినిరామలింగేశ్వర స్వామికి ముఖమండపం లో స్పటిక రామలింగేశ్వరుడికి పూజారులు ఘనంగా పూజలు నిర్వహించారు. సత్యనారాయణ స్వామి వ్రతమంటపాలలో భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించారు. స్వామివారి అనుబంధ ఆలయం పాత గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో నిత్య పూజా కైంకర్యాలు ఆగమశాస్త్ర పద్ధతిలో కొనసాగాయి...... స్వామివారి నిత్య రాబడి 13,17,825యాదగిరిగుట్ట దేవస్థానం కు వివిధ శాఖల నుండి వచ్చిన ఆదాయం 13,17,825వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.



# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## – ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 12 (మనం న్యూస్) :** బుధవారం పిఏపల్లి మండలం ఘణపురం గ్రామంలో,అంగడిపేట గేట్,పిఏపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .....రైతుల పాలిట దేవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అని ఆయన అన్నారు.రైతు బంధావుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన కోరారు.రైతులు నాణ్యమైన ధాన్యాన్ని మార్కెట్ కు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు.దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవొద్దు అని అన్నారు. ప్రతి ధాన్యం గింజను తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని ఆయన తెలిపారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ఏ గ్రేడ్ ధాన్యానికి 2060/- రూపాయలకు, కామన్ గ్రేడ్ 2040/- రూపాయలు మద్దతు ధర రైతులకు అందిచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెలుగురి వలపు రెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితానర్సింహా,సర్పంచులు



తోటకురి పరమేష్,గొర్ల సైదమ్మశ్రీను,ఎంపీటీసీలు మద్దిమడుగు కళమ్మ కర్ణయ్య,మైనం సంధ్యజనయ్య,బొడ్డుపల్లి మహేందర్,శీలం శేఖర్ రెడ్డి కదరీ శ్రీనివాస్,తెర మణిపాల్ రెడ్డి,ఎర్ర యాదగిరి,అచ్యుత్,రమావత్ జగన్,రమావత్ చందు,ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్,అంతి రెడ్డి,బొలిగొర్ల కొండల్,అమరెందర్, మల్లయ్య,రవి,జాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బంధారపు బిక్షపతి గౌడ్

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 12 (మనం న్యూస్):** యాదగిరిగుట్ట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బంధారపు బిక్షపతి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్ అధ్యక్షతన పట్టణ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ నియామకానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బిర్లా ఐలయ్య, భువనగిరి ఆలేరు నియోజకవర్గం హత్ సే హాత్ జోడోయాత్ర ఇన్చార్జ్ కాటన్ ప్రదీప్ గౌడ్,ఆడం సంజీవరెడ్డి 8 మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈ కమిటీ వేయడం జరిగింది. పట్టణ అధ్యక్షుడు బంధారపు బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ నమ్మకం ఉంచి పట్టణ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికైన వారిలో పట్టణ గౌరవ అధ్యక్షులుగా ముక్కర్ల మలేష్ యాదవ్ పట్టణ అధ్యక్షుడిగా అధ్యక్షులుగా బంధారపు బిక్షపతి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా ఆకుల గణేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా మొలుగు శ్రీరాములు మహమ్మద్ ముక్కర్ల వెంకటేష్ యాదవ్ మైనార్టీ టౌన్ సెల్ అధ్యక్షునిగా మహమ్మద్ సలాం మిరియాల సాయిలు ఎస్సీ టౌన్ సెల్ అధ్యక్షుడుగా బూడిద మధు యూత్ టౌన్ ప్రెసిడెంట్ గా బండారి హరిప్రసాద్ కార్యదర్శులుగా



గుండ్లపల్లి ముత్యాలు బిట్టు కిషోర్ ఆలేరు సోషల్ మీడియా ఇన్చార్జ్ గుడ్ల నరేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## – ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**కేతేపల్లి, ఏప్రిల్ 12 (మనం న్యూస్):** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతేపల్లి మండలం కాసనగొడు,బోప్పారం,కొత్తపేట గ్రామాలల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చిరుమర్తి ప్రారంభించారు. ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ....రైతులకు, సాగునీరు, ఉచిత విద్యుత్ పెట్టుబడి సాయం అందించడంతో అధిక ధాన్యం ఉత్పత్తితో దేశంలో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఎకరానికి రూ.10 వేల పెట్టుబడి సాయం కింద అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులు తమ కళ్ళలా వద్దనే దాన్యం ఆరబోసి ,నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యం కొనుగోలు కేంద్రలకు తీసుకువచ్చి, రైతులు మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్



కొప్పుల ప్రదీప్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు,ఐకెపి సిబ్బంది,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన పీఏసీఎస్ చైర్మన్ జయరాంనాయక్

**త్రిపురారం, ఏప్రిల్ 12 (మనం న్యూస్) :** త్రిపురారం మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం పిఏస్ చైర్మన్ జయరాం నాయక్ ప్రారంభించారు₹₹నిడమానూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మరల చంద్రారెడ్డి,త్రిపురారం మండల ఎంపీపీ అనుముల పాండరమ్మ శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి దానావత్ భారతి భాస్కర్ నాయక్, ఎమ్మార్వో కేసీ ప్రమీల, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బహూనతల నరేందర్, శ్యాంసుందర్ రెడ్డి, అనంత రెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, వివిధ



నాయకులు వివిధ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన పీఏసీఎస్ చైర్మన్ నాగేందర్‌రెడ్డి



**త్రిపురారం, ఏప్రిల్ 12 (మనం న్యూస్) :** పెద్దదేవులపల్లి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంబించిన₹ సంఘ చైర్మన్ మందడి నాగేందర్ రెడ్డి , ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు గుండెబోయిన వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ అంబటి రాము, డైరెక్టర్లు గుండెబోయిన రామయ్య ,సింగం ఆంజయ్య, మరియు మానిటరింగ్ ఆఫీసర్ తరుణ్ ,సంఘ సీఈఓ దూళిపాల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో వర్మి కంపోస్టు ఎరువు

**త్రిపురారం, ఏప్రిల్ 12 (మనం న్యూస్) :** త్రిపురారం గ్రామ పంచాయతీ వర్మి కంపోస్టు ఎరువు తయారైనది రైతులకు అందుబాటులో ఉన్నది 50 కేజీల బస్తా 500 రూపాయలు.



## ఎల్ఓసి చెక్ అందజేసిన ఎమ్మెల్యే లింగయ్య



**కేతేపల్లి, ఏప్రిల్ 12 (మనం న్యూస్) :** ఆనారోగ్యంతో బాధపడుతున్న కేతపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన కట్ట యాదమ్మ అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద మంజూరైన రూ. 3 లక్షల రూపాయల ఎల్ఓసి చెక్ ని బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు.ఈ కార్యక్రమంలో గుడివాడ సర్పంచ్ శ్రావణ్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, బొప్పని సురేష్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎంపీపీ



**త్రిపురారం, ఏప్రిల్ 12 (మనం న్యూస్) :** త్రిపురారం మండల కేంద్రంలో సంఘ బంధం ఆధ్వర్యంలో₹ ₹ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎంపీపీ, జెడ్పిటిసి₹ అనుమల పాండారమ్మ మాట్లాడుతూత్రిపురారం మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారి మాటలు నమ్మొద్దని ఏ గ్రేడ్ ధాన్యానికి 2060 రూపాయలు, కామన్ గ్రేడ్ 2040 మద్దతు ధర అందించాలి మాట్లాడడం జరిగింది.అనుముల పాండారమ్మ శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి ధనావత్ భారతి భాస్కర్ నాయక్, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మరల చంద్రారెడ్డి, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి, అనుమల అనంతరెడ్డి, అనుమల శ్యాంసుందర్ రెడ్డి, చిలుముల శీను, ఏపీఎం అశోక్ కుమార్, సీసీ దేవ్ సింగ్, సి ఆర్ పి రేణుక, అధ్యక్షురాలు మంగమ్మ వివిధ మహిళా సంఘాలు వివిధ నాయకులు పాల్గొన్నారు.

# దళిత యువకుడు నవీన్‌ను కుల దురహంకార హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**– ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి – నవీన్ కుటుంబాన్ని ఆదుకోవాలి**
**– అన్నారంలో నవీన్ కుటుంబాన్ని పరామర్శించిన కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**



**త్రిపురారం, ఏప్రిల్ 12 (మనం న్యూస్) :** తక్కువ కులం వాడు మా అమ్మాయిని ప్రేమిస్తాడా అని తాళ్ల జ్యోతి బంధువులు మర్రి రాజు మరికొంతమంది కలిసి ఇరిగి నవీన్ ను కాపుకాసి వెంటాడి అత్యంత దారుణంగా కత్తులతో గుండెల్లో పొడిసి చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలని , హత్యకు గురైన నవీన్ సొంత గ్రామంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కేవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పోలీసుఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.బుధవారం నల్గొండ జిల్లా త్రిపురారం మండలం గుంటిపల్లి అన్నారం గ్రామములో నవీన్ కుటుంబాన్ని కేవిపిఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పరామర్శించిఓదార్చారు అనంతరం మీడియాతోమాట్లాడారు. కేవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శ టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ నల్గొండ జిల్లా త్రిపురారం మండలం గుంటిపల్లి అన్నారంకు చెందిన ఇరిగి నవీన్ (ఎస్సి) తాళ్ల జ్యోతి (బీసీ) ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం ముదిరాజ్ కులానికి చెందిన అమ్మాయి బావ మర్రి రాజు తండ్రి నాగయ్య రామలింగయ్యలకు తెలిసి పథకం ప్రకారం గా నిడమనూరు మండలం గుంటిపల్లికి మాట్లాడదాము అని చెప్పి కత్తులతో కర్రలతో దాడి చేసి ఇరిగి నవీన్ వెంట ఉన్న అనిల్ ను కర్రతో కొట్టి వెంబడించగా పారిపోయాడు. ఇరిగి నవీన్ ను అత్యంత దారుణంగా గుండెలపై 22 కత్తిపోట్లు పొడిసి చంపేశారు. మాదిగ లం.. కొడుకు మా కులం అమ్మాయిని పెళ్లి చేసుకుంటావురా ప్రేమిస్తావురా అంటూ గట్టిగా పెడా బొబ్బలు పెడుతూ చంపేశారు. ఇరిగి నవీన్ అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. మూడు బైక్ లపైన 9 మంది మరికొంతమందితో కలిసి ఈ దారుణానికి వడిగట్టారని తెలిపారు. గతంలో మిర్యాలగూడ పెరుమాళ్ళ ప్రణయ్ మాల కులస్తుడని వైశ్య కులానికి చెందిన వాళ్లు కిరాయి హంతకులతో కుల దురహంకార హత్య చేశారు. భువనగిరిలో ఆంబోజు నరేష్ రజకుడు రెడ్డి అమ్మాయి స్వాతిని పెళ్లి చేసుకుంటాడ అని తండ్రి అత్యంత దారుణంగా చంపి బూడిద చేశారు. కులం తన బిడ్డను కూడా చంపేసిందన్నారు ఈ హత్యలకు ప్రధాన కారణం కులం నిచ్చెన మెట్ల వ్యవస్థగా ఉన్న కుల వ్యవస్థ అంతం కావాలి మనస్మృతి మను ధర్మ శాస్త్రం చెప్పినట్లుగా నేటి పాలకులు మళ్లీ మనుధర్మ శాస్త్రాన్ని ఆధునిక భారత రాజ్యాంగం అని కుల వ్యవస్థను ముందుకు తెస్తున్నారని , కులాలు ఉండాలని గట్టిగా వాదిస్తున్నారని ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఖండించాలన్నారు ₹కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ₹ ఇరిగి నవీన్ ను హత్య చేసిన నిందితులను ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇరిగి నవీన్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియా డబల్ బెడ్ రూమ్ ఇల్లు మూడెకరాల భూమి ప్రభుత్వ ఉద్యోగం కుటుంబంలో ఒకరికి ఇవ్వాలని అన్నారు. సుఫారీ గ్యాంగ్ లో ఉన్న మనుషులను వదలకుండా సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ₹కేవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను మాట్లాడుతూ₹ జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ స్పందించి ఆ కుటుంబానికి ధైర్యం ఇవ్వాలన్నారు ఈబృందంలో

₹ఎం ఆర్ పి ఎస్ జిల్లా కార్యదర్శి బొజ్జ చిన్న, దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోలే రవి,కేవిపిఎస్ జిల్లా సహాయ కార్యాదర్శి దైద శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు కొడిరెక్క మల్లయ్య రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొడిరెక్కరాధిక జిల్లా కమిటీ సభ్యులు దైద జనార్దన్,కేవిపిఎస్ త్రిపురారం మండల మండల కార్యాదర్శి మేకల వెంకన్నగ్రామ ఉపసర్పంచ్ చిత్రం నరేష్ ₹నవీన్ తల్లిదండ్రులు శారద లక్ష్మణ్ నవీన్ చెల్లెలు నర్మద తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పౌర హక్కులు, విధుల అంశంపై అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ



**భువనగిరి, ఏప్రిల్ 12 (మనం న్యూస్):** అంబేద్కర్ 14 జయంతిని పురస్కరించుకొని రాజ్యాంగ,పౌర హక్కుల విధుల అంశంపై అవగాహన కల్పించుటకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కోర్టు సముదాయం నుండి రాయగిరి ఎక్స్ రోడ్ వరకు బైక్ ర్యాలీ బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ అధ్యక్షులు,ప్రధాన న్యాయమూర్తులు వి బాల భాస్కరరావు, కే దశరథ రామయ్య నాగేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు,ప్రభుత్వ న్యాయవాదులు నాగారం అంజయ్య, ఉపాధ్యక్షులు న్యాయవాదులు కుక్కదువ్వు సోమయ్య, రాజశేఖర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ రెడ్డి,విజయభాస్కర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి, ఉమా శంకర్ రావు,హరినాథ్, కొడారి వెంకటేష్, వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

## ఉపాధి హామి కూలీల డబ్బును వెంటనే చెల్లించాలి



**నడిగుడెం ఏప్రిల్ 12 మనం న్యూస్:** ఉపాధిహామి కూలీల డబ్బును ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కాంగ్రెస్‌పార్టీ మండల కార్యదర్శి వేపూరి సూదీర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఉపాధిహామీ కూలీలతో కలిసి సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... చేసిన"పనికి వేతనం తక్కువ వస్తుందని, ప్రతి రోజు ఎండలో 3 నుండి 4 కిలో మీటర్లు కూలీలు వెళ్లి వస్తున్నారని, అక్కడ వారికి ఎటువంటి మౌళిక వసతులైన త్రాగునీరు, టెంట్ వంటి ఏర్పాట్లను చేయలేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దున్న లింగయ్య, పిడమర్తి కిషోర్, రాంరెడ్డి, లక్ష్మయ్య, గురువయ్య, నాగమణి, రేణుక, పుష్ప, సుజాత తదితరులు పాల్గోన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం తస్మాత్ జాగ్రత్త



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 12 (మనం న్యూస్) :** ఎక్కడో రోడ్డుకు ఆమడ దూరంలో ఉండాల్సిన డ్రైనేజీ గూనలు ఇలా నడి రోడ్డు మధ్యన దర్శనమిస్తున్నాయి. ఇది ఎక్కడో కాదు నందికొండ మునిసిపాలిటీ పరిధి లోనిది.ఇలా జన సంచారం కలిగిన నడి రోడ్ల పై రెండున్నర అడుగుల ఎత్తు కలిగిన గూనలు ఉండటం అది కూడా ప్రతి 20 మీటర్లకు ఒకటి చొప్పున ఉండటం ఎంత ప్రమాదమో తెలియనిదికాదు. ఇది ముఖ్యమైన రోడ్డు మార్గము కావటంతో అటుగా వెళ్లే పాదాచరులు గాని, వాహన చోదకులు గాని ఈ మార్గం గుండా ప్రయాణించే టపుడు ఏ మాత్రం అదుపుతప్పినా యామపురికి చేరుకోవటం ఖాయం, ఇది ఎంత ప్రమాదకర మార్గమో అక్కడ పరిస్థితి చుస్తే అర్ధమవుతుంది. కొత్తవారికి ఈ మార్గము మృత్యు కూపంగా మారే అవకాశం ఎంతైనా ఉంది ఇక్కడ ఎటువంటి కనీస హెచ్చరిక బోర్డులు గాని , చిహ్నాలు గాని లేకపోవటం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్షి గా నిలుస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం మూలంగా ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తున్నది. మాములుగా డ్రైనేజీ గుంతలు అనేవి రోడ్డుకు సమంతరంగా ఉంటాయి అలా ఉండే విధంగా అధికారులుచర్యలు తీసుకుంటారు కానీ అవేవి పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని వాటిని సరి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదం జరగకుండా సత్వరమే రోడ్డు మధ్యలో ఉన్న గూనలు తీసివేయాలని స్థానికులు విజ్ఞప్తి చేసినా కానీ అలాంటి ప్రయత్నాలు ఇప్పటివరకు కొనసాగించక పోవటం శోచనీయం.అధికారులు ఇప్పటికైనా స్పందించి , నిర్లక్ష్య ధోరణి వీడి, భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదం జరగకుండా చూడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ



**మోత్కూర్, ఏప్రిల్ 12 (మనం న్యూస్) :** ప్రయాణికుల దాహార్తిని తీర్చడం అభినందనీయమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మి నరసింహ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో రెడ్ క్రాస్ సొసైటీ మరియు ప్రజా భారతి సాహితీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో దివంగత విశ్రాంత ఉపాధ్యాయులు సూరోజు తిరుపతయ్య శతజయంతిని పురస్కరించుకొని వారి తనయుడు సామాజిక కార్యకర్త జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి యాదలక్ష్మి దంపతులు ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భాస్కరాచారి ప్రతి సంవత్సరం మజ్జిగ పంపిణీ తో పాటు చలివేంద్రాలు కూడా ఏర్పాటు చేయడం అభినందించదగిన విషయమని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే అన్ని కార్యక్రమాలకు రెడ్ క్రాస్ సొసైటీ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ప్రజాభారతి సాహితీ సంస్థ అధ్యక్షులు దేవినేని అరవిందరాయుడు , కోశాధికారి గాదె వెంకటేశ్వర్లు, బుజిలాపురం మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దేవస్థాన కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్ ,ప్రజాభారతి సభ్యులు తొర్ర ఉప్పలయ్య, బయ్యాని వెంకటేశ్వర్లు , బయ్యాని రాజు ,బస్ స్టేషన్ కంట్రోలర్ అనంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో మార్పు కోసం బలగం సినిమా ప్రదర్శన

**– మేడారం గ్రామ సర్పంచ్ కలసాని అరుణ ప్రభాకర్‌రెడ్డి**




**పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 12 (మనం న్యూస్) :** తెలంగాణ యాస వచ్చిన సినిమా బలగం ప్రజల్లో మార్పు తీసుకురావాలని అన్నదమ్ముల,అక్కచెల్లెళ్ల మధ్య ఉన్న రక్త సంబంధాలని మర్చిపోతూ ఆస్తుల కోసం అంతస్తుల కోసం డబ్బు కోసం ఊర్లో ఉన్న అనుబంధాలను తెంపుకొని పట్నాలకు వెళ్లడం జరుగుతుంది.ఈ సినిమాని ప్రజల్లో మార్పు కోసమని గ్రామంలో ఉన్న ప్రజలలో మార్పు రావాలని మేడారం గ్రామ సర్పంచి కలసాని అరుణ ప్రభాకర్ రెడ్డి,వాళ్ల వాళ్ల గ్రామ పంచాయతీకి సంబంధించిన మాదరిగూడెం గ్రామ పెద్దలతో కలిసి నిర్ణయం తీసుకున్నారు.'బలగం'సినిమా ప్రజలకి చూపించాలి అని నిర్ణయం తీసుకున్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో పంటలభీమా పథకం అమలు చేయాలి

### – ఐకేపీ కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి





**హుజూర్‌నగర్,ఏప్రిల్12,మనంన్యూస్‌:** తెలంగాణ రాష్ట్రంలో రైతులకిచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. మండ ల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో బుధవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ.... కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని రైతులు పండించిన ప్రతిపంటకు మద్దతు ధర అందించాలని కోరారు. రైతులకు రుణమాఫీ ఏకకాలంలో చేయకపోవడం వలన బ్యాంక్‌ల నుండి రైతులకు రుణాలు అందడం లేదని దీని వలన రైతులు దళారిల బారిన పడి పండించిన పంటలను తక్కువ ధరకు అమ్ముకుంటున్నారన్నారు. ధాన్యం కొనుగోలు, పంటలకు మద్దత ధర విషయమై కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాధాకృష్ణ, డీసీసీబీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెక్కర వీరారెడ్డి, కందూరు శ్రీనివాస్‌రెడ్డి, సోసైటి డైరెక్టర్లు, రైతులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో.....** రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రతిగింజ కొనుగోలు చేస్తామని పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్ అన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కంచెర్ల మధుసూధన్‌రెడ్డి, డైరెక్టర్లు జక్కుల మల్లమ్మ, దేవరం మల్లీశ్వరి, మీసాల శ్యామ్,రాయల వెంకటేశ్వర్లు, దుగ్గి బ్రహ్మం, లచ్చిరామ్‌నాయక్, గోసుల శ్రీను, కటారు శ్రీను, జక్కుల నరేందర్, సీఈవో నరేందర్‌రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

**లింగగిరి గ్రామంలో....** మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి, ఎంపీటీసీ జయమ్మ, పీఏసీఎస్ చైర్మన్ కట్టా గోపాల్‌రావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సూర్యనారాయణ, సోసైటి డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# తోఫా పంపిణి సిద్ధం



**తుంగతుర్తి ఏప్రిల్ 12 మనం న్యూస్‌:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగను పురస్కరించుకుని జిల్లా కేంద్రంనుండి 9 మండలాలకు రూ. 3లక్షల విలువగల 2500 దుస్తువులను పంపిణి చేయనున్నట్లు తహసిల్దార్ రాంప్రసాద్ తెలిపారు. బుధవారం రంజాన్ దుస్తువులను మండల కేంద్రం నుండి గ్రామాలకు తరలించావని పేర్కొన్నారు. అదేవిధంగా సూమారు రూ. 3లక్షలను ఇఫ్తార్ వింధు కొరకు కేటాయించినట్లు తెలిపారు.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత దాడులు

### – 630కేజీల నల్లబెల్లం, 20కేజిల పట్టిక, 35లీటర్ల నాటుసారా పట్టివేత
### – 3ద్విచక్రవాహానాలు స్వాదీనం –5గురు అరెస్టు

**హుజూర్‌నగర్,ఏప్రిల్12,మనంన్యూస్‌:** హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి, పాలకీడు, మఠంపల్లి మండలాల్లో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం, బుధవారం విస్త ృత దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ జీ. నాగార్జున్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో ఆరవింద్ అనే వ్యక్తి 40కేజీల బెల్లం, 5లీటర్ల సారాను టీవీఎస్ ఎక్సెల్ మోటర్‌సైకిల్‌పై తరలిస్తుండగా పట్టుకున్నామని, కపూడియతండాకు చెందిన వాంకుడోత్ రవీందర్ హీరోడాన్ మోటర్‌సైకిల్‌పై 40కేజీల బెల్లం, 10లీటర్ల నాటుసారా తరిలిస్తుండగా పట్టుకుని స్వాధీనం చేసుకున్నామన్నారు. గరిడేపల్లికి చెందిన గుండు ఆంజనేయులు తన ఇంటి వద్ద సారా అమ్ముతున్న విషయం తెలుసుకుని 5లీటర్ల నాటుసారాను స్వాదీనం చేసుకున్నామని, బిల్యానాయక్ తండాకు చెందిన బానోత్ భకూ అనే వ్యక్తి ఇంటి నుండి 11బస్తాల నల్లబెల్లం, 10లీటర్ల సారాను స్వాదీనం చేసుకున్నామని, గరిడేపల్లి గ్రామం శివారు నందు లావూరీ వెంకన్న ద్విచక్ర వాహానం పై తరలిస్తున్న 20కేజీ పట్టిక, 5లీటర్ల నాటుసారాను పట్టుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు సతీష్‌రెడ్డి, వెంకన్న, సిబ్బంది నాగరాజు, రఫీ, నాగయ్య, నాగమణి, ధనుంజయ తదితరులు ఉన్నారు.




# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

### ....చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో 150 మంది బీఆర్ఎస్‌లో చేరారు
### ....ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే రవీంద్రకుమార్
### ....బీసీ సెల్ మండలాధ్యక్షుడు అండేకార్ ఆశోక్ ఆధ్వర్యంలో 150 మంది శ్రేణులు బీఆర్ఎస్‌లో చేరిక



**చింతపల్లి ఏప్రియల్ 12(మనం న్యూస్):** సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరడం అభినందనీయమని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బీసీ సెల్ మండ లాధ్యక్షుడు అండేకార్ ఆశోక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామానికి చెందిన భాజపా, తెదేపా, కాంగ్రెస్‌లకు చెందిన 150 మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్, భాజపా ఖాళీ కావడం జరిగిందన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి రూ. 100 చెల్లిస్తే.క్రియాశీలక సభ్యత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వార ప్రమాదశాత్తు మృతి చెందిన వారికి రూ. 2 లక్షల భీమా వర్తింప చేసి సీఎం కేసీఆర్ ప్రభుత్వం అన్నీ విధాలుగా అదుకోవడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్, ఉజ్జిని నరేందర్ రావు, వింజ మూరి రవి, చాంద్‌పాష, కొండల్ నాయక్, నాదిరి రమేష్, ఉడుత అక్రం యాదవ్, మాస భాస్కర్, చింతకుంట్ల విజయ్, ఆరేకంటి మురలి, గడ్డం శేఖర్ గౌడ్, పాల్గొన్నారు.

**.....పార్టీలో చేరిన వారిలో.......**

భాజపా జిల్లా అధికార ప్రతినిధి అండేకార్ వెంకటేష్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కానుగుల ఆనంద్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సోమప్ప పెద్దిరాజుతో పాటు 150 మంది బీఆర్ఎస్‌లో చేరారు.

# మైనార్టీల సంక్షేమానికి కృషి: ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**చింతపల్లి ఏప్రియల్ 12(మనం న్యూస్):** రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని మదరసాలో ముస్లీం–మైనార్టీ సోదరులు ఇచ్చిన ఇఫ్తార్ విందులో బుధవారం ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సీఎం కేసీఆర్ ప్రభుత్వం ముస్లీం మైనార్టీలకు పెద్దపీట వేస్తోందన్నారు. నేటి సమాజంలో కులమాతాలకతీతంగా విందు నిర్వహించుకోవడ చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నట్వ గిరిధర్, మున్సిపాల్ వైస్ ఛైర్మన్ రహాత్ అలీ, ఉపాధ్యక్షుడు ఎల్లంకి ఆశోక్, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, మైనార్టీ ప్రధాన కార్యదర్శి యాసీన్ బాబ, ఎండి.ఖాలేద్, దండేటికార్ ప్రసాద్, నల్ల శంకర్, బాదేపల్లి నిరంజన్ గౌడ్, ఆరేకంటి మురళీ, సీమర్ల శ్రీను పాల్గొన్నారు.

# బొమ్మగాని వెంకటయ్య మృతి తీరని లోటు

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 12 మనం న్యూస్‌:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సిపిఐ సీనియర్ నాయకులు బొమ్మగాని వెంకటయ్య మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు సిపిఎం పార్టీ శ్రేణులు అన్నారు. బుధవారం అనారోగ్యంతో మృతి చెందటంతో పార్టీ నాయకులు మృత దేహానికి పూల మాలవేసి నివాళులు ఆర్పించారు. నివాళులు ఆర్పించిన వారిలో సిపిఎం పార్టీ నాయకులు కొలిశెట్టి యాదగిరి, శ్రీరాములు, నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి, రమేష్, నరసింహరావు, నరసయ్య, రాంబాబు, తదితరులు పాల్గోన్నారు.



# న్యాయవాధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## – హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పల్లె నాగేశ్వర్‌రావు

**హుజూర్‌నగర్,ఏప్రిల్12,మనంన్యూస్:** న్యాయవాదులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పల్లె నాగేశ్వర్‌రావు అన్నారు. హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పల్లె నాగేశ్వర్‌రావుకు ఘనస్వాగతం పలికి స్థానిక కోర్టు ప్రాంగణంలో ఆత్మీయ సన్మాన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి జూనియర్ న్యాయవాదుల సమస్యలు తీసుకెళ్ళి వారికి నెలకు రూ. 15వేల ఉపకార వేతనం అందించేందుకు కృషి చేస్తానని, న్యాయవాదుల హక్కులు, రక్షణ కొరకై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. న్యాయవాదుల జోలికి వస్తే ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని హుజూర్‌నగర్ న్యాయస్థానంకు జిల్లా అధనపు కోర్టు మంజూరు కావడంలో హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ సభ్యుల కృషి ఎంతో ఉందని వారిని అభినందిస్తున్నానన్నారు. అనంతరం కోర్టు భవనం పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో



బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సాముల రామిరెడ్డి, జక్కుల నాగేశ్వర్‌రావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాస్‌రావు, రవికుమార్, యాదగిరి, అంజయ్య, రమణరెడ్డి, చంద్రయ్య, కృష్ణయ్య, శ్రీనివాస్‌రావు, సురేష్, శంకర్‌నాయక్, సురేష్‌నాయక్, మహేష్, సైదాహుస్సేన్, క్రాంతికుమార్, ప్రదీపితి, రమదేవి, వెంకటేశ్వర్లు, గోపినాథ్, వీరయ్య, వెంకటేశ్వర్లు, మాదవరెడ్డి, నారాయణరెడ్డి, నగేష్‌రాథోడ్, బాలాజీనాయక్, అంబటి శ్రీనివాస్‌రెడ్డి, వీజీకే మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం బిఆర్ఎస్ లక్ష్యం: మంత్రి



**సూర్యాపేట ఏప్రిల్ 12 మనం ప్రతినిధి:** అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని విద్యుత్ శాఖమంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యలయంలో పలు పార్టీలకు చెందిన 100 మంది నాయకులు, కార్యకర్తలను మంత్రి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.....దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలను రాష్ట్ర సర్కార్ అమలు చేస్తుందని పేర్కోన్నారు. ముఖ్యమంత్రి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతుందన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాలనే యువత స్వచ్ఛందంగా ముందుకు రావడం శుభపరిణామని అన్నారు. అనంతరం పార్టీ కండువను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు గుర్రం సత్యనారాయణరెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, సూర్యాపేట భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కుర్ర నర్సయ్య యాదవ్, కౌన్సిలర్ గౌరయ్య తదితరులు పాల్గోన్నారు.

# మహిళ సమ్మాన్ సేవింగ్ సద్వినియోగం చేసుకోవాలి

**గరిడేపల్లి,ఏప్రిల్12,మనంన్యూస్:** కేంద్రప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా నూతనంగా ప్రవేశపెట్టిన మహిళ సమ్మాన్ సేవింగ్ పథకం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ సందీప్, సూర్యపేట ఈస్ట్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌లు అన్నారు. మండల కేంద్రంలో తపాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మహిల సమ్మాన్ సేవింగ్ పథకం పై అవగాహణ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ పథకం ద్వారా మహిళలు రూ. 1000– 2లక్షల వరకు ఫిక్షడ్ డిపాజిట్ చేసుకోవచ్చు అని కాలపరిమితి 2సంవత్సరాలు 7.5శాతం చక్రవడ్డి వస్తుందన్నారు. బాలికల వయస్సుతో సంబంధం లేకుండా ప్రతిమహిళ ఈ పథకంలో చేరవచ్చు అని ప్రతి ఎస్‌వో నుండి 200ల ఖాతాలు, బీవో నుండి 500ల ఖాతాలు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టర్ మాస్టర్స్ చందులాల్, కోటయ్య, ఎంఎ. మతీన్, సుధీర్‌బాబు, వేణు,అప్పయ్య, అశోక్, నర్సింహరెడ్డి, ఆంజనేయులు, బీపీఎంలు చంద్రయ్య, బలరాం, అంజి, ప్రియాంక, శ్రీలేక, శిరీష, రాంబాబు, రాము, ఏబిఎంలు పుల్లయ్య, బాషా, వెంకటచారి, శ్రీనునాయక్, సైదులు, సంజీవ, సతీష్, ప్రవీన్, సంధ్యా, డాక్ సేవకులు పాల్గొన్నారు.




# జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి



**పాలకీడు,ఏప్రిల్12,మనంన్యూస్:** గ్రామపంచాయితీ కార్యాలయాల్లో జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా పనిచేస్తున్నవారిని రెగ్యులర్ చేయాలని కోరుతూ బుధవారం జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఎంపీపీ, ఎంపీడీవో, ఎంపీవోకు వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో జరుగుతున్న ప్రతి అభివృద్ధిపనిలో పంచాయితీ కార్యదర్శుల సేవలు ఉన్నాయని జూనియర్ పంచాయితీ కార్యదర్శుల ప్రోభియేషన్ కాలం 4సంవత్సరాలు పూర్తి అయినందున తక్షణమే ప్రభుత్వం తమ సేవలను గుర్తించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సింగరేణిఅధికారి కుటుంబానికి 22 లక్షల చెక్కు అందజేత

## – ఇల్లందు ఏరియా లోని జియం ఎం షాలేం రాజు



**ఇల్లందు, ఏప్రిల్ 12 (మనం న్యూస్) :** ఇల్లందు సింగరేణి జిఎం కార్యాలయంలో సివిల్ విభాగంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తూ క్యాన్సర్ వ్యాధి కారణంగా చికిత్స పొందుతూ మృతిచెందిన బి.హరిచంద్ కుటుంబానికి బుధవారం జియంకార్యాలయంలో జియం ఎం.షాలెం రాజు రూ.22 లక్షల చెక్కును అధికారి భార్య కు అందజేయడం జరిగినది. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ సింగరేణి అధికారుల సంఘం ద్వారా వారి కుటుంభానికి సామజిక భద్రత కల్పించడం జరిగిందని, అందులో భాగంగా ఉద్యోగికి కుటుంబానికి అందజేయడం జరిగినదని అన్నారు. కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షులు పంజాల శ్రీనివాసు ఏరియా ఇంజనీర్ జి.ప్రభాకర్ రావు, డిజియం (పర్సనల్) జి.వి.మోహన్ రావు, డిజియం (ఫైనాన్స్) బి.వెంకటరామచంద్ర. ఎస్సి లైజనింగ్ అధికారి కే.శ్రీనివాస రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ జి.శ్రీహరి, కే.సైస్వరూప్ తదితరులు పాల్గొన్నారు..

# చీమలపాడు గ్రామంలో మీటింగ్ బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో భారీ పేలుడు సంభవించి మరణించిన,గాయపడిన కుటుంబాలను టిఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకోవాలి

## – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పిడిఎస్యు ప్రధాన కార్యదర్శి కాంపాటి పృధ్వి డిమాండ్

**ఇల్లందు, ఏప్రిల్ 12 (మనం న్యూస్) :** ఇల్లందు పిడిఎస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి పృధ్వి బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్రంలోఎన్నికల సమీపిస్తున్న సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ వేలాది మంది ప్రజలను సమీకరించి రాజకీయ ప్రచారాలకు పూనూకుంటున్నారు తప్ప సభా వేదికల ప్రాంగణం లో తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడు లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లో మారణ హోమానికి దారితీసింది అని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి పృథ్వీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రులు ఎమ్మెల్యేలు నాయకులు వస్తున్న సందర్భంలో లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి రంగురంగు జండాలు ఫ్లెక్సీలు తో పాటు కార్యకర్తల చేతుల్లో వేలాది టపాసులు అందించి వాటిని కాల్చమని నియోజకవర్గ ఎమ్మెల్యేలే ప్రోత్సహించడం వలన ఇలాంటి సంఘటనలు జరిగి ప్రజలు తీవ్రస్థాయిలో నష్టానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు ఎమ్మెల్యేలు వచ్చినప్పుడు ఎలాంటి నిబంధనలు పాటించకుండా కార్యకర్తల్లో క్రమశిక్షణ లోపించి గందరగోళానికి గురవుతూ సభా వేదిక ప్రాంతాలలో ఏం జరుగుతుందో తెలుసుకోలేనంత పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. చీమలపాడు లో గ్యాస్ సిలిండర్ పేలి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణమైన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాళ్ళు చేతులు పోయి మొండాలుగా మారిపోయిన క్షతగాత్రుల కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని,నష్టపోయిన కుటుంబంలో



ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం తో పాటు ఐదు ఎకరాల భూమిని, 25 లక్షల రూపాయలను నష్టపరిహారంగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# రాహుల్‌గాంధీపై అనర్హత వేటు అమానుషం

**తుంగతుర్తి, ఏప్రిల్12(మనం న్యూస్):** దేశంలోని ప్రజలందరి కోసం తమ కుటుంబం ప్రాణాలు పణంగా పెట్టి, దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం అనర్హత వేటు వేయడం అమానుషమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగలు గోవర్ధన్‌రావు అన్నారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 14న అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని మంచిర్యాలలో జరిగే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలనానరు. టీఎస్పీసీఎస పరీక్ష లీకేజీలో 30లక్షల మంది యువత నిరుద్యోగులుగా మారరని పేర్కొన్నారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల ప్రగడఅనురాధ కిషన్‌రావు, కాంగ్సెస్ మండల సెక్రటరీ అంజిరెడ్డి, గంగయ్య, తప్పెట్ల శంకర్, సర్పంచ్ అశోక్, ఉప్పుల రాంబాబు, జహంగీర్ పాల్గొన్నారు.



# పీఈటీ రత్నంరాజుకు నివాళులర్పించిన మంత్రి జగదీష్‌రెడ్డి

**నాగారం, ఏప్రిల్12(మనం న్యూస్):** మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయులు, పీఆర్‌టీయూ సీనియర్ నాయకులు పీఈటీ మేడిద రత్నంరాజు మృతి పట్ల చింతిస్తూ బుధవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ఎడ్డి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనంతరం వారి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చి ప్రాడ సానుభూతి తెలియజేశారు. మేడిద రత్నంరాజు ప్రస్తుతం వర్ధమానుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యానిగా పనిచేస్తున్నారు. ఉపాధ్యాయులు అశ్రునయనాలతో విలపిస్తూ కడసారి చూపుకై తరలివచ్చారు. ఈకార్యక్రమంలో డి. కొత్తపల్లి సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పడిశాల పెద్ద లింగయ్య, మాజీ సర్పంచ్ బెల్లి సైదులు, తొక్కన సుదర్శన్‌రెడ్డి, సంపేట అశోక్, గైగుళ్ల బయన్న, భద్రబోయిన సైదులు, కొండం వెంకన్న, ఏశబోయిన గంగయ్య, బీఆర్ఎస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జార్జిరెడ్డి 51 వరంతి సభ పోస్టర్స్ ఆవిష్కరణ

**నాగారం, ఏప్రిల్12(మనం న్యూస్):** విప్లవ విద్యార్థి నాయకులు జార్జిరెడ్డి 51వ వర్ధంతి పోస్టర్‌ను మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం తహసిల్దార్ హరిచంద్రప్రసాద్ ఆవిష్కరించారు. ఆనంతరం పీడీఎస్‌యూ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఉస్మానియా అరుణతార, ఇండియన్ చేగువీరా, యువ మేధావి, పిజిక్స్ గోల్డ్ మెడలిస్ట్ పీడీఎస్‌యు వ్యవస్థాపకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి 51వ వర్ధంతి సందర్భంగా 10 నుండి 14వరకు దేశవాప్తంగా జరిగే జార్జి వర్ధంతి సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పీడీఎసస్‌యు నాయకులు మందడి శ్రీధర్, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**నాగారం, ఏప్రిల్12(మనం న్యూస్):** యాదవుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈటూర్ గ్రామ సర్పంచ్ పేరాల సరితయాదగిరి అన్నారు. బుధవారం రెండో విడత గొర్రెల పంపిణీపై ఏరాపటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రెండో విడతలో 109మంది యాదవులకు గొర్రెల యూనిట్లు మంజూరైన్నాయని తెలిపారు. కుల ధృవీకరణ పత్రం, బ్యాంక్ ఖాతా బుక్ జీరాక్స్, ఆధార్‌కార్డు గ్రామ పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శోభారాణి, మండల పశువైద్యాధికారి బత్తుల రవి, ఎల్ఎస్‌ఏ మురళి, పంచాయతీ కార్యదర్శి భవాని, సొసైటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న వడ్డేపల్లి రవి

**నాగారం, ఏప్రిల్12(మనం న్యూస్):** రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని బుధవారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వడ్డేపల్లి రవి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందు ఆరగించి హాలయ్ బాలయ్ తీసుకొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య,ఉపాధ్యక్షుడు పంది శ్రీను, కమటం శ్రీను, ఎస్కే వలి, హుస్సేన్, నాగుల్‌మీరా, ఎస్కె సైదా సలీం, సత్యానారాయణ, మల్లెపాక శ్రీను, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ధాన్యం గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**పెన్‌పహాడ్, ఏప్రిల్12(మనం న్యూస్):** యాసంగిలో రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని డీఆర్‌డీఏ పీడి సుందరి కిరణ్‌కుమార్, ఎంపీపీ నెమ్మది బిక్షం అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనాజీపురం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఆనంతరం సింగారెడ్డిపాలెం, ధూపహాడ్, భక్తలపురం గ్రామాల్లో తహసిల్దార్ శేషగిరిరావు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి అధిక ధరను పొందాలన్నారు. ఎండలు అధికంగా ఉండడంతో రైతులు ఎలాంటి వడదెబ్బ గురికాకుండా చలువ పందిర్లు త్రాగునీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, సర్పంచ్ చెన్న శ్రీనివాస్రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ నాతల జానకిరాంరెడ్డి, షేక్ షరీఫ్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీఎం అజయ్, ఏపీఓ కృష్ణసందీప్, ఎంపీటీసీ గద్దల నాగరాజు, శ్రీను, నాగేంద్ర, సోమయ్య, గణేష్, వీబీకేలు, సీసీలు సంఘం బంధం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# సీయం కేసీఆర్ ప్రకటించిన నిధులకే దిక్కులేదా...?

## – కౌన్సిలర్ ఈరపాక నరసింహ

**భువనగిరి, ఏప్రిల్ 12 (మనం న్యూస్):** బుధవారం నిర్వహించబడిన మున్సిపల్ సాధారణ సమావేశంలో 19 మరియు 26 వార్డులలో నెలకొని ఉన్నటువంటి సమస్యలపై 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ నిలదీశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించినటువంటి ఎస్డిఎఫ్ నిధుల మంజూరు అయినటువంటి పనులకు గత 11 నెలల క్రితం టెంకాయలు కొట్టి మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, కమిషనర్ నాగిరెడ్డి శంకుస్థాపన చేసినటువంటి పనులు నేటి వరకు కూడా పూర్తి కాకపోవడం సిగ్గుచేటైన విషయమని అన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించినటువంటి నిధులకే దిక్కు దివానా లేకపోవడం వారి పాలనకు నిదర్శనంగా అసమర్థత ఏ విధంగా ఉందో తెలుస్తుందని అన్నారు. పట్టణంలోని 19వ వార్డు 26 వార్డులలో నెలకొని ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే విధంగా అధికారుల పైన ఒత్తిడి చేస్తూ నిలదీయడం జరిగింది. 19 వ వార్డు కౌన్సిలర్ వడిచెర్ల లక్ష్మీ మాట్లాడుతూ వార్డులలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని సిసి రోడ్లు లేక గుంతల మయంగా మారిన రోడ్డులో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అలాగే కుక్కల దాడిలో చాలామంది ప్రజలు తీవ్ర గాయాల పాలై హాస్పిటల్ పాలవుతున్నారని ఒక్కో సందర్భంలో కుక్కలు వెంటాడుతుంటే ప్రజల ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పరుగెత్తితాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తక్షణమే కుక్కల నుండి కోతుల నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు.



# కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

**తిరుమలగిరి, ఏప్రిల్12 (మనం న్యూస్):** తిరుమలగిరి మున్సిపాలిటిలోని 4వ వార్డులో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఉదయం 10గంటలలోపు సాయంత్రం 4గంటల తరువాత పనులకు వెళ్లాలని తెలిపారు. దేశ వ్యాప్తంగా కరోనా కేసులు పేరుగుతున్న తరుణంలో ప్రజలు కోవిడ్ నియమనిబంధనలు పాటించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, సీహెచ్‌వో మాలోతు బిచ్చునాయక్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాలో ఉత్తమ పోలీస్‌స్టేషన్ తిరుమలగిరి

**తిరుమలగిరి, ఏప్రిల్ 12 (మనం న్యూస్):** తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ జిల్లాలో ప్రథమ స్థానం రాష్ట్రంలో 7వ స్థానంలో ఎంపికైందని ఎస్ఐ శివకుమార్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పోలీస్‌స్టేషన్‌లు త్రైమార్షిక నేర సంబంధిత ఇన్వేస్టిగేషన్ రికార్డుల నిర్వహణ సమీక్ష సమావేశంలో డిజిపి 20 ఉత్తమ పోలీస్ స్టేషన్‌ల వివరములను తెలిపారు. జిల్లాలో తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ 1వ స్థానం సాధించగా రాష్ట్రంలో 7వ స్థానంలో ఉందని చెప్పారు. జిల్లాలో ఉత్తమ స్థానం సాధించడానికి సహకరించిన ఉన్నతాధికారులు పోలీస్‌స్టేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



# బుచ్చమ్మకు నివాళి

**మాడుగులపల్లి ఏప్రిల్ 12 (మనం న్యూస్ ) :** మాడుగులపల్లి పరిధిలో ఊరు బిండి బుచ్చమ్మ అనారోగ్యంతో బుధవారం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్కే ఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ ఊరు బిండి బుచ్చమ్మ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఊరుబిండి సైదులు, శంకరయ్య, లొడంగి సైదులు, శ్రీనివాసు శ్రవణ్ , మహేష్, గంగరాజు , పాల్గొన్నారు.

# ఐకేపి కేంద్రాలు ప్రారంభం

**మాడుగులపల్లి ఏప్రిల్ 12 (మనం న్యూస్) :** మాడుగులపల్లి మండలంలో ఐకెపి కేంద్రాలను ఎంపీపీ విద్య రాజు ప్రారంభించారు. మాడుగుల పల్లి మండలంలోని యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రా లు పాములపాడు, పొరెడ్డిగూడెం, చిరుమర్తి, ఆగా మోత్కూర్గు, రప్పగూడెం, కేంద్రాలని ఏపిఎం నిజాముద్దీన్, ఎంపిపి పోకల శ్రీవిద్య రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్స్ నెంబర్ మోసినాలి మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మండల కో ఆప్షన్ నెంబర్ మౌలాలి, మండల సమన్వయ రైతు సంఘం అధ్యక్షుడు మిరియాల మధుసూదన్ పాములపాడు సర్పంచ్ యాతం లక్ష్మి పొరెడ్డిగూడెం సర్పంచ్ పొరెడ్డి కోటిరెడ్డి చిరుమర్తి సర్పంచ్ నాంపల్లి శ్రీశైలం ఆగా మోత్కూర్ సర్పంచ్ ఆగ అఫ్జల్ గుర్రప్పగూడెం సర్పంచ్ కర్ర ఇంద్రారెడ్డి బొమ్మకల్ సర్పంచ్ మారుతి వెంక రెడ్డి మాజీ ఎంపీటీసీ నరసయ్య కాంటమేస్త్రి అవి రెండ్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు

